"మధురమైన పిల్లలూ - మీరు సర్వాత్మలను కర్మబంధనాల నుండి రక్షించే సాల్వేషన్ ఆర్మీ (ముక్తి దళము), మీరు కర్మబంధనాలలో చిక్కుకోకూడదు"

ప్రశ్న:- ఏ అభ్యాసాన్ని చేస్తూ ఉన్నట్లయితే ఆత్మ చాలా-చాలా శక్తిశాలిగా అవుతుంది?

జవాబు:- ఎప్పుడు సమయం లభించినా శరీరము నుండి డిటాచ్ (అతీతం) అయ్యే అభ్యాసము చేయండి. డిటాచ్ అవ్వడం ద్వారా ఆత్మలోకి శక్తి తిరిగి వస్తుంది, అందులో బలం నిండుతుంది. మీరు అండర్ గ్రౌండ్ మిలిటరీ, మీకు డైరెక్షన్ లభిస్తుంది - అటెన్షన్ ప్లీజ్, అనగా ఒక్క తండ్రి స్మృతిలో ఉండండి, అశరీరులుగా అయిపోండి.

ఓం శాంతి. ఓం శాంతి అర్థాన్ని అయితే తండ్రి చాలా బాగా అర్థం చేయించారు. ఎక్కడైతే మిలిటరీ నిలబడి ఉంటుందో అక్కడ వారు అటెన్షన్ అని అంటారు. వారి అటెన్షన్ అనగా సైలెన్స్. ఇక్కడ కూడా తండ్రి మీకు అటెన్షన్ అని చెప్తారు, అనగా ఒక్క తండ్రి స్మృతిలో ఉండండి. నోటితో మాట్లాడవలసి వస్తుంది, లేదంటే వాస్తవానికి మాట్లాడడం నుండి కూడా దూరమైపోవాలి. అటెన్షన్, తండ్రి స్మృతిలో ఉన్నారా? తండ్రి డైరెక్షన్ లేక శ్రీమతము లభిస్తుంది, మీరు ఆత్మను కూడా గుర్తించారు, తండ్రిని కూడా గుర్తించారు, తండ్రిని స్మృతి చేయకుండా మీరు వికర్మాజీతులుగా లేక సతోప్రధానులుగా, పవిత్రులుగా అవ్వలేరు. ముఖ్యమైన విషయమే ఇది, తండ్రి అంటారు - మధురాతి మధురమైన ప్రియమైన పిల్లలూ, స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయండి. ఇవన్నీ ఈ సమయములోని విషయాలే, వీటినే వారు అటువైపుకు తీసుకువెళ్ళిపోయారు. వారు కూడా మిలిటరీయే, మీరు కూడా మిలిటరీయే. అండర్ గ్రౌండ్ మిలిటరీ కూడా ఉంటుంది కదా. వారు మాయమైపోతారు (గుప్తముగా ఉంటారు). మీరు కూడా అండర్ గ్రౌండ్ లో ఉన్నారు. మీరు కూడా మాయమైపోతారు అనగా తండ్రి స్మృతిలో లీనమైపోతారు. దీనినే అండర్ గ్రౌండ్ అని అంటారు. మిమ్మల్ని ఎవరూ గుర్తించలేరు ఎందుకంటే మీరు గుప్తముగా ఉన్నారు కదా. మీ స్మృతి యాత్ర గుప్తమైనది, కేవలం తండ్రి నన్ను స్మృతి చేయండి అని చెప్తారు ఎందుకంటే తండ్రికి తెలుసు - స్మృతి ద్వారానే ఈ అభాగ్యుల కళ్యాణము జరుగుతుంది అని. ఇప్పుడు మిమ్మల్ని అభాగ్యులు అనే అంటారు కదా. స్వర్గములో అభాగ్యులు ఎవ్వరూ ఉండరు. ఎవరైతే బంధనాలలో చిక్కుకుని ఉంటారో వారిని అభాగ్యులు అని అంటారు. ఇది కూడా మీరు అర్థం చేసుకున్నారు, తండ్రి అర్థం చేయించారు - మిమ్మల్ని లైట్ హౌస్ అని కూడా అంటారు. అలాగే తండ్రిని కూడా లైట్ హౌస్ అని అంటారు. తండ్రి ఘడియ, ఘడియ అర్థం చేయిస్తారు - ఒక కంటిలో శాంతిధామాన్ని, ఇంకొక కంటిలో సుఖధామాన్ని ఉంచుకోండి. మీరు లైట్ హౌస్ వంటివారు. లేస్తూ, కూర్చుంటూ, నడుస్తూ మీరు లైట్ గా అయి ఉండండి. అందరికీ సుఖధామము, శాంతిధామము యొక్క దారిని తెలియజేస్తూ ఉండండి. ఈ దుఃఖధామములో అందరి నావ చిక్కుకుపోయింది, అందుకే - ఓ నావికుడా, నా నావను తీరానికి చేర్చండి అని అంటారు. అందరి నావ చిక్కుకొని ఉంది, దానిని ఎవరు రక్షిస్తారు? వాస్తవానికి వారేమీ సాల్వేషన్ ఆర్మీ (ముక్తి దళము) కారు. ఏదో అలా పేరు పెట్టేసారు. వాస్తవానికి సాల్వేషన్ ఆర్మీ అంటే మీరే, మీరు ప్రతి ఒక్కరినీ రక్షిస్తారు. అందరూ పంచ వికారాల సంకెళ్ళలో చిక్కుకొని ఉన్నారు, అందుకే మమ్మల్ని విముక్తులను చేయండి, రక్షించండి అని పిలుస్తూ ఉంటారు. తండ్రి అంటారు, ఈ స్మృతియాత్ర ద్వారా మీరు తీరానికి చేరుకుంటారు. ఇప్పుడైతే అందరూ చిక్కుకొని ఉన్నారు. తండ్రిని తోట యజమాని అని కూడా అంటారు. అన్నీ ఈ సమయములోని విషయాలే. మీరు పుష్పములా అవ్వాలి, ఇప్పుడైతే అందరూ ముళ్ళలా ఉన్నారు ఎందుకంటే హింసకులుగా ఉన్నారు. ఇప్పుడు అహింసకులుగా అవ్వాలి, పావనంగా అవ్వాలి. ఎవరైతే ధర్మ స్థాపన చేయడానికి వస్తారో, అక్కడ పవిత్ర ఆత్మలే వస్తారు. వారు అపవిత్రులు కాలేరు. మొట్టమొదట ఎప్పుడైతే వస్తారో అప్పుడు పవిత్రముగా ఉన్న కారణముగా వారి ఆత్మకు లేక శరీరానికి దుఃఖము లభించదు ఎందుకంటే వారిపై ఎటువంటి పాపమూ ఉండదు. మనం ఎప్పుడైతే పవిత్రముగా ఉంటామో అప్పుడు మన ద్వారా ఏ పాపాలూ జరగవు, ఇతరుల ద్వారా కూడా పాపాలు జరగవు. ప్రతి విషయముపై ఆలోచించవలసి ఉంటుంది. ధర్మ స్థాపన చేయడానికి అక్కడి నుండి ఆత్మలు వస్తాయి. వారిది వంశావళి కూడా నడుస్తుంది. సిక్కు ధర్మమువారి వంశావళి కూడా ఉంటుంది. సన్యాసులది వంశావళి ఉండదు, వారు రాజులుగా అయితే అవ్వలేదు కదా. సిక్కు ధర్మములో మహారాజులు మొదలైనవారు ఉన్నారు, వారు స్థాపన చేయడానికి ఎప్పుడైతే వస్తారో, అప్పుడు కొత్త ఆత్మలే వస్తాయి. క్రైస్టు వచ్చి క్రిస్టియన్ ధర్మాన్ని స్థాపన చేసారు, బుద్ధుడు బౌద్ధ ధర్మాన్ని, ఇబ్రహీం ఇస్లాం ధర్మాన్ని స్థాపన చేసారు - అందరి పేర్లతో ఆ ధర్మము పేరు కలుస్తుంది. దేవీ-దేవతా ధర్మము యొక్క పేరైతే కలవదు. నిరాకారుడైన తండ్రే వచ్చి దేవీ-దేవతా

ధర్మాన్ని స్థాపన చేస్తారు. వారు దేహధారి కారు. ఇతర ధర్మ స్థాపకులెవరైతే ఉన్నారో వారికి దేహానికి పేరు ఉంది. వీరైతే దేహధారి కారు. వంశావళి కొత్త ప్రపంచములో నడుస్తుంది. తండ్రి అంటారు - పిల్లలూ, స్వయాన్ని ఆత్మిక మిలిటరీగా తప్పకుండా భావించండి. ఆ మిలిటరీలోని కమాండర్లు మొదలైనవారు వస్తే అటెన్షన్ అని అంటారు, దానితో వారు వెంటనే నిలబడిపోతారు. ఇప్పుడు అక్కడైతే ప్రతి ఒక్కరూ తమ-తమ గురువులను తలచుకుంటారు లేక శాంతిలో ఉంటారు. కానీ అది అసత్యమైన శాంతి. మనం ఆత్మ అని, మన ధర్మమే శాంతి అని మీకు తెలుసు. మరి స్మృతి ఎవరిని చేయాలి. ఇప్పుడు మీకు జ్ఞానము లభిస్తుంది. జ్ఞాన సహితముగా స్మృతిలో ఉన్నట్లయితే దాని ద్వారా పాపాలు తొలగిపోతాయి. ఈ జ్ఞానము ఇంకెవరికీ లేదు. మనుష్యులెవరూ - ఆత్మ అయిన మనం శాంతి స్వరూపము అని, మనం శరీరము నుండి వేరై కూర్చోవాలి అని భావించరు. ఇక్కడ మీకు ఆ బలం లభిస్తుంది, దీని ద్వారా మీరు స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రి స్మృతిలో కూర్చోగలుగుతారు. ఏ విధముగా స్వయాన్ని ఆత్మగా భావిస్తూ డిటాచ్ అయి కూర్చోవాలి అనేది తండ్రి అర్థం చేయిస్తారు.

ఆత్మలమైన మనం ఇప్పుడు తిరిగి వెళ్ళాలని మీకు తెలుసు. మనం అక్కడి నివాసులము. ఇన్ని రోజులూ ఇంటిని మరచిపోయాము. ఇలా మేము ఇంటికి వెళ్ళాలి అని ఇంకెవ్వరూ భావించలేరు. పతిత ఆత్మ అయితే తిరిగి వెళ్ళలేదు. అలాగే ఎవరిని స్మృతి చేయాలి అన్నది అర్థం చేయించేవారు కూడా ఎవరూ లేరు. తండ్రి అర్థం చేయిస్తున్నారు - స్మృతి ఒక్కరినే చేయాలి. ఇంకెవరినైనా స్మృతి చేయడం వలన లాభమేముంది! భక్తి మార్గములో శివ, శివ అని అంటూ ఉంటారు, కానీ దాని వల్ల ఏమి లభిస్తుంది అనేది ఎవరికీ తెలియదు. శివుడిని స్మృతి చేయడం ద్వారా పాపాలు అంతమవుతాయి - ఇది ఎవరికీ తెలియదు. శబ్దం వినిపిస్తుంది. ఆ శబ్దమైతే భక్తిలో తప్పకుండా ఉంటుంది. ఈ విషయాల వలన లాభమేమీ లేదు. బాబాకు అయితే ఈ గురువులందరి అనుభవం ఉంది కదా.

హే అర్జున్, వీటన్నింటినీ వదిలేయు... అని తండ్రి చెప్పారు కదా. సద్గురువు లభించారు కావున వీటన్నింటి అవసరం లేదు. సద్గురువు తీరానికి చేరుస్తారు. తండ్రి అంటారు - నేను మిమ్మల్ని ఆసురీ ప్రపంచము నుండి ఆవలి తీరానికి తీసుకువెళ్తాను. విషయ సాగరం నుండి ఆవలి తీరానికి వెళ్ళాలి. ఈ విషయాలన్నీ అర్థం చేయించవలసినవి. వాస్తవానికి నావికుడు అని నావను నడిపేవారిని అంటారు కానీ అర్థం చేయించడం కోసం వారికి ఈ పేరును ఉపయోగిస్తారు. వారిని ప్రాణేశ్వరుడైన బాబా అని అంటారు అనగా ప్రాణ దానాన్ని ఇచ్చే బాబా, వారు అమరులుగా చేస్తారు. ప్రాణము అని ఆత్మను అంటారు. ఆత్మ వెళ్ళిపోతే ప్రాణం పోయింది అని అంటారు. ఇక ఆ తర్వాత శరీరాన్ని ఉంచనివ్వరు కూడా. ఆత్మ ఉంటే శరీరము కూడా ఆరోగ్యముగా ఉంటుంది. ఆత్మ లేకపోతే శరీరము దుర్గంధమయమైపోతుంది. ఇక దానిని ఉంచుకొని ఏమి చేస్తారు. జంతువులు కూడా అలా చేయవు. కేవలం ఒక్క కోతి మాత్రమే, తన శిశువు చనిపోయాక అది దుర్గంధమయంగా అయిపోయినా కానీ ఆ శవాన్ని వదలదు, తనతోటే అంటిపెట్టుకుని ఉంటుంది. అది జంతువు, మీరైతే మనుష్యులు కదా. శరీరాన్ని వదిలితే, త్వరగా శవాన్ని బయటకు తీయండి అని అంటారు. మనుష్యులు స్వర్గస్థులయ్యారు అని అంటారు. శవాన్ని ఎత్తేటప్పుడు మొదట కాళ్ళను స్మశానం వైపుకు పెడతారు, మళ్ళీ ఎప్పుడైతే స్మశానం లోపలకి వెళ్తారో అప్పుడు పూజలు మొదలైనవి చేసి, ఇప్పుడిక వీరు స్వర్గములోకి వెళ్తున్నారు అని భావించి, ఆ శవాన్ని తిప్పి ముఖాన్ని స్మశానం వైపుకు పెడతారు. మీరు శ్రీకృష్ణుడిని కూడా ఏక్యురేట్ గా చూపించారు, అతను నరకాన్ని కాలదన్నుతున్నాడు. శ్రీకృష్ణుడికి ఈ శరీరమైతే ఉండదు, అతని నామ, రూపాలు మారిపోతాయి. తండ్రి ఎన్నో విషయాలను అర్థం చేయించి మళ్ళీ మన్మనాభవ అని అంటారు.

మీరు ఎప్పుడైతే ఇక్కడకు వచ్చి కూర్చుంటారో అప్పుడు అటెన్షన్. బుద్ధి తండ్రితో జోడింపబడి ఉండాలి. మీ ఈ అటెన్షన్ సదాకాలికముగా ఉండాలి. ఎప్పటివరకైతే జీవించి ఉంటారో, అప్పటివరకూ తండ్రిని స్మృతి చేయాలి. స్మృతి ద్వారానే జన్మజన్మాంతరాల పాపాలు అంతమవుతాయి. స్మృతే చేయకపోతే పాపాలు కూడా అంతమవ్వవు. తండ్రిని స్మృతి చేయాలి, స్మృతిలో కళ్ళు ఎప్పుడూ మూసుకోకూడదు. సన్యాసులు కళ్ళు మూసుకుని కూర్చుంటారు. కొందరైతే స్త్రీ ముఖాన్ని కూడా చూడరు. గంతలు కట్టుకుని కూర్చుంటారు. మీరు ఎప్పుడైతే ఇక్కడ కూర్చుంటారో అప్పుడు రచయిత మరియు రచన యొక్క ఆదిమధ్యాంతాల స్వదర్శన చక్రాన్ని తిప్పుతూ ఉండాలి. మీరు లైట్ హౌస్ కదా. ఇది దుఃఖధామము, ఒక కంటిలో దుఃఖధామము, ఇంకొక కంటిలో సుఖధామము. లేస్తూ, కూర్చుంటూ స్వయాన్ని లైట్ హౌస్ గా భావించండి. బాబా భిన్న-భిన్న ఉదాహరణలతో తెలియజేస్తారు. మీరు స్వయాన్ని కూడా సంభాళించుకుంటారు. లైట్ హౌస్ అవ్వడం ద్వారా మీ కళ్యాణాన్ని చేసుకుంటారు. తండ్రిని తప్పకుండా స్మృతి చేయాలి. ఎవరైనా దారిలో కలిస్తే వారికి తెలియజేయాలి. పరిచయం ఉన్నవారు కూడా ఎంతోమంది కలుస్తారు, వారైతే ఒకరితో

ఒకరు రాం రాం అని అంటూ ఉంటారు. వారికి ఇలా చెప్పండి - మీకు తెలుసా, ఇది దుఃఖధామము, అది శాంతిధామము మరియు అది సుఖధామము, మరి మీరు శాంతిధామము-సుఖధామములోకి వెళ్ళాలనుకుంటున్నారా? ఈ మూడు చిత్రాలను ఎవరికైనా అర్థం చేయించడం చాలా సహజము, ఈ చిత్రాలు మీకు సూచనను ఇస్తాయి, అలాగే లైట్ హౌస్ కూడా సూచనలు ఇస్తుంది. ఇది నావ, ఇది రావణుడి జైలులో వేలాడుతూ ఉంది. మనుష్యులు మనుష్యులను రక్షించలేరు. అవన్నీ హద్దులోని కృత్రిమమైన విషయాలు. ఇది అనంతమైన విషయము. వాస్తవానికి అది సామాజిక సేవ కూడా కాదు. నిజానికి అందరి నావను తీరానికి చేర్చడమే సత్యమైన సేవ. మీ బుద్ధిలో మనుష్యులకు ఏ సేవ చేయాలి అనేది ఉంది.

మొదట మీరు ఈ విధంగా చెప్పాలి - మీరు ముక్తిధామములోకి వెళ్ళేందుకు, తండ్రిని కలుసుకునేందుకే గురువును ఆశ్రయిస్తారు, కానీ అలా ఎవరూ కలుసుకోలేరు. వారిని కలుసుకునే మార్గాన్ని తండ్రే తెలియజేస్తారు. ఈ శాస్త్రాలు మొదలైనవాటిని చదవడం ద్వారా భగవంతుడు లభిస్తారని, అలా నమ్మకం పెట్టడం ద్వారా చివరికి ఏదో ఒక రూపంలో లభిస్తారని వారు భావిస్తారు. ఎప్పుడు లభిస్తారు అన్నదంతా తండ్రి మీకు అర్థం చేయించారు. ఒక్కరినే స్మృతి చేయాలి అని మీరు చిత్రములో చూపించారు. ధర్మ స్థాపకులెవరైతే ఉన్నారో వారు కూడా అలాగే సూచనను ఇస్తారు ఎందుకంటే మీరు శిక్షణను ఆ విధంగా ఇచ్చారు కావున వారు కూడా అలాగే సూచనను ఇస్తారు. సాహెబును జపించండి అని అంటారు. ఆ తండ్రే సద్గురువు. ఇకపోతే అనేక రకాల శిక్షణలను ఇచ్చేవారు ఉన్నారు, వారిని గురువు అని అంటారు. అశరీరులుగా అయ్యే శిక్షణ గురించి ఎవ్వరికీ తెలియదు. శివబాబాను స్మృతి చేయండి అని మీరు అంటారు. వారు శివుని మందిరములోకి వెళ్ళినప్పుడు సదా శివుడిని బాబా (తండ్రి) అని అనడం అలవాటైపోయింది, ఇంకెవ్వరినీ అలా తండ్రి అని అనరు, కానీ వారెవరూ నిరాకారీ కారు, వారు శరీరధారులు. శివుడు నిరాకారుడు, సత్యమైన తండ్రి, వారు అందరికీ తండ్రి. ఆత్మలందరూ అశరీరులు.

పిల్లలైన మీరు ఇక్కడ కూర్చున్నప్పుడు ఈ ధునిలోనే (సాధనలోనే) కూర్చోండి. మీరు ఏ విధంగా చిక్కుకుపోయారు అన్నది మీకు తెలుసు. ఇప్పుడు బాబా వచ్చి దారిని తెలియజేశారు, మిగిలినవారందరూ చిక్కుకుని ఉన్నారు, వారు విముక్తులవ్వరు. శిక్షలు అనుభవించి ఇక అందరూ విముక్తులైపోతారు. వారు పిల్లలైన మీకు అర్థం చేయిస్తూ ఉంటారు, శిక్షలు అనుభవించి రొట్టెను తీసుకోవడం కాదు. శిక్షలు ఎక్కువ పొందితే పదవి భ్రష్టమైపోతుంది, రొట్టె తక్కువగా లభిస్తుంది! శిక్షలు కొద్దిగా పొందితే రొట్టె బాగా లభిస్తుంది. ఇది ముళ్ళ అడవి. అందరూ ఒకరికొకరు ముళ్ళు గుచ్చుకుంటూ ఉంటారు. స్వర్గాన్ని అల్లా యొక్క పూలతోట అని అంటారు. ఒకప్పుడు ప్యారడైజ్ ఉండేది అని క్రిస్టియన్లు కూడా అంటారు. కొన్ని సార్లు సాక్షాత్కారం కూడా పొందగలరు, వారు ఈ ధర్మానికి చెందినవారై ఉంటే మళ్ళీ తమ ఈ ధర్మములోకే రావచ్చు. ఇకపోతే కేవలం సాక్షాత్కారాలను చూస్తే, వాటిని చూసినంతమాత్రాన ఏమయ్యింది! చూసినంతమాత్రాన ఎవరూ అక్కడకు వెళ్ళలేరు. తండ్రిని గుర్తించి జ్ఞానాన్ని తీసుకుంటేనే వెళ్ళగలరు. అందరూ అయితే వెళ్ళలేరు. దేవతలైతే అక్కడ చాలా కొద్దిమందే ఉంటారు. ఇప్పుడు ఇంతమంది హిందువులు ఉన్నారు, వాస్తవానికి దేవతలుగా ఉండేవారు కదా. కానీ వారు పావనులుగా ఉండేవారు, వీరు పతితులుగా ఉన్నారు. పతితులను దేవతలు అని అనడం శోభించదు. ఈ ఒక్క ధర్మమునే ధర్మభ్రష్టము, కర్మభ్రష్టము అని అంటారు. ఆది సనాతన హిందూ ధర్మము అని అనేస్తారు. దేవతా ధర్మము యొక్క కాలమ్ యే పెట్టరు.

పిల్లలైన మనకు అత్యంత ప్రియమైనవారు తండ్రి, వారు మిమ్మల్ని ఎలా ఉన్న వారిని ఎలా తయారుచేస్తారు. తండ్రి ఎలా వస్తారు అనేది మీరు అర్థం చేయించవచ్చు. ఈ పాత తమోప్రధాన సృష్టిపై దేవతలు తమ పాదాలను కూడా మోపరు అని అన్నప్పుడు మరి తండ్రి ఎలా వస్తారు? తండ్రి అయితే నిరాకారుడు, వారికి తమ పాదాలు లేవు కావున వీరిలోకి ప్రవేశిస్తారు.

ఇప్పుడు పిల్లలైన మీరు ఈశ్వరీయ ప్రపంచములో కూర్చున్నారు, వారందరూ ఆసురీ ప్రపంచములో ఉన్నారు. ఇది చాలా చిన్నని సంగమయుగము. మీరు అర్థం చేసుకున్నారు - మేము దైవీ ప్రపంచములోనూ లేము, అలాగే ఆసురీ ప్రపంచములోనూ లేము, మేము ఈశ్వరీయ ప్రపంచములో ఉన్నాము, తండ్రి మమ్మల్ని ఇంటికి తీసుకువెళ్ళేందుకు వచ్చారు. తండ్రి అంటారు, అది నా ఇల్లు. మీ కోసం నేను నా ఇంటిని వదిలి వస్తాను. భారత్ సుఖధామముగా అయిన తర్వాత ఇక నేనెందుకు వస్తాను. నేను విశ్వాధిపతిగా అవ్వను, మీరు అలా అవుతారు. నేను బ్రహ్మాండానికి అధిపతిని. బ్రహ్మాండములోకి అందరూ వస్తారు. ఇప్పుడు కూడా అక్కడ యజమానులుగా అయి కూర్చొని ఉన్నారు, వారు ఇంకా రావలసి ఉంది, కానీ వారు వచ్చి విశ్వాధిపతులుగా అవ్వరు. బాబా అయితే ఎంతగానో అర్థం చేయిస్తారు. ఎవరైనా

విద్యార్థులు బాగుంటే వారు స్కాలర్షిప్ ను తీసుకుంటారు. ఆశ్చర్యమేమిటంటే, మేము పవిత్రముగా అవుతాము అని ఇక్కడ అంటారు కూడా, మళ్ళీ వెళ్ళి పతితులుగా అయిపోతారు. ఇటువంటి అపరిపక్వమైనవారిని తీసుకురాకండి. బ్రాహ్మణి పని పరిశీలించి తీసుకురావడము. ఆత్మయే శరీరాన్ని ధారణ చేసి పాత్రను అభినయిస్తుందని మీకు తెలుసు, ఆత్మకు అవినాశీ పాత్ర లభించింది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. లైట్ హౌస్ గా అయి అందరికీ శాంతిధామము మరియు సుఖధామము యొక్క దారిని తెలియజేయాలి. అందరి నావను దుఃఖధామము నుండి బయటకు తీసే సేవను చేయాలి. తమ కళ్యాణాన్ని కూడా చేసుకోవాలి.

2. తమ శాంత స్వరూప స్థితిలో స్థితులై శరీరము నుండి డిటాచ్ అయ్యే అభ్యాసాన్ని చేయాలి, స్మృతిలో కళ్ళు తెరుచుకుని కూర్చోవాలి, బుద్ధితో రచయిత మరియు రచనలను స్మరణ చేయాలి.

వరదానము:- తమ సంకల్పాలను శుద్ధముగా, జ్ఞాన స్వరూపముగా మరియు శక్తి స్వరూపముగా తయారుచేసుకునే సంపూర్ణ పవిత్ర భవ

తండ్రి సమానంగా తయారయ్యేందుకు పవిత్రతా ఫౌండేషన్ ను దృఢంగా చేసుకోండి. ఫౌండేషన్ లో బ్రహ్మచర్య వ్రతాన్ని ధారణ చెయ్యటమైతే సాధారణమైన విషయమే, కేవలము ఇందులోనే సంతోషపడిపోకండి. దృష్టి-వృత్తుల పవిత్రతను ఇంకా అండర్ లైన్ చెయ్యండి, దానితో పాటుగా తమ సంకల్పాలను శుద్ధముగా, జ్ఞాన స్వరూపముగా, శక్తి స్వరూపముగా తయారుచేసుకోండి. సంకల్పాలలో ఇప్పుడు ఇంకా చాలా బలహీనత ఉంది. ఈ బలహీనతను కూడా సమాప్తము చెయ్యండి, అప్పుడు సంపూర్ణ పవిత్ర ఆత్మ అని అంటారు.

స్లోగన్:- దృష్టిలో అందరి పట్ల దయ మరియు శుభ భావన ఉన్నట్లయితే అభిమానము మరియు అవమానము యొక్క అంశము కూడా రాలేదు.